ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 20.04.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో శాసన సభ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో, రాజకీయ నాయకులు ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు.
2. ప్రస్తుత ఎన్నికల సమయంలో సోషల్ మీడియా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను బాధ్యతాయుతంగా, నైతికంగా వినియోగించాలని కేంద్ర ఎన్నికల సంఘం రాజకీయ పార్టీలకు మరోసారి స్పష్టం చేసింది.
3. భారత్ అమెరికా దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఈరోజు ప్రత్యక్ష చర్చలు పునఃప్రారంభం కానున్నాయి.
4. ఐపీఎల్ క్రికెట్ లో పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ పై 54 పరుగుల తేడాతో విజయం సాధించింది.

-------------------------------

**FUR REV EVE WB CAMPAIGNING**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకోవడంతో, వివిధ రాజకీయ పార్టీల అగ్రనేతలు వరుస ర్యాలీలు, రోడ్‌షోలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బిజెపి అగ్రనేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న రాష్ట్రంలోని పశ్చిమ మేదినీపూర్, ఝార్గ్రామ్, పురూలియా విష్ణుపూర్ జిల్లాల్లో జరిగిన పలు బహిరంగ సభల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో బిజెపి డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రంలోని మహిళలకు రెట్టింపు ప్రయోజనాలు అందుతాయని స్పష్టం చేశారు. మహిళల భద్రత, గౌరవం శ్రేయస్సు తమ పార్టీ ప్రధాన ప్రాధాన్యతలని ఆయన పేర్కొన్నారు.

**S/B – PM MODI**

తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) కాంగ్రెస్‌తో చేతులు కలిపి, శాసనసభల్లో మహిళల

ప్రాతినిధ్యాన్ని అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న ఈ అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర అస్తిత్వాన్ని కాపాడుకునే పోరాటమని ఆయన అభివర్ణించారు. మమతా బెనర్జీ ప్రభుత్వం స్థానిక ప్రజల కంటే చొరబాటుదారులకే కొమ్ముకాస్తోందని ప్రధాని విమర్శించారు. అధికార టీఎంసీ నిర్లక్ష్యం, అధ్వాన్నమైన మౌలిక సదుపాయాలు యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను విస్మరించిన టీఎంసీ, అవినీతి వసూళ్ల వ్యవస్థను పెంచి పోషిస్తోందని మోదీ ఆరోపించారు. అభివృద్ధి మెరుగైన భవిష్యత్తు కోసం ప్రజలు బిజెపి వైపు ఆశగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

**S/B – PM MODI**

మరోవైపు, బిజెపి నేత, కేంద్ర మంత్రి జె.పి. నడ్డా జల్పాయ్‌గురి జిల్లాలో రోడ్‌షో నిర్వహించగా, త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ముర్షిదాబాద్ జిల్లాలోని జియాగంజ్ కంది ప్రాంతాల్లో రోడ్‌షోలలో పాల్గొన్నారు. టీఎంసీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హూగ్లీ జిల్లాలోని తారకేశ్వర్ పూర్బా బర్ధమాన్ జిల్లాలోని కల్నాలో జరిగిన బహిరంగ సభల్లో ప్రసంగించారు. కాంగ్రెస్, లెఫ్ట్ ఫ్రంట్ ఇతర పార్టీలు కూడా రాష్ట్రవ్యాప్తంగా చురుగ్గా ప్రచారం చేస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 23 29వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది.

**NSD**

**--------------------------**

**REV TN CAMPAIGNING**

తమిళనాడులో పోలింగ్ తేదీ సమీపిస్తున్న వేళ, స్టార్ క్యాంపెయినర్లు ర్యాలీలు రోడ్‌షోల ద్వారా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. బిజెపి అగ్రనేతలు, కేంద్ర మంత్రులు అమిత్ షా రాజ్‌నాథ్ సింగ్ రాష్ట్రంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. చెన్నైలోని మైలాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగించిన అమిత్ షా, అనంతరం ఈరోడ్‌లో రోడ్‌షో నిర్వహించారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసినందుకు ఆయన కాంగ్రెస్ డిఎంకె పార్టీలను విమర్శించారు. తెన్కాసి జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ,

మహిళా రిజర్వేషన్ చట్టానికి సంబంధించిన సవరణ బిల్లును అమలు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ప్రపంచంలోని ఏ శక్తి కూడా తమను అడ్డుకోలేదని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హోసూర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ నెల 23న జరిగే ఏకైక దశ ఎన్నికలలో, రాష్ట్రంలోని 5 కోట్లకు పైగా ఓటర్లు 234 నియోజకవర్గాల అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు.

**NSD**

**--------------------------**

**EC-SOCIAL MEDIA CONTENT**

ప్రస్తుత ఎన్నికల సమయంలో సోషల్ మీడియా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను బాధ్యతాయుతంగా, నైతికంగా వినియోగించాలని కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి స్పష్టం చేసింది. ఈ మేరకు విడుదల చేసిన ఒక ప్రకటనలో, తప్పుదోవ పట్టించే విధంగా ఉన్న లేదా చట్టవిరుద్ధమైన కృత్రిమ మేధ ద్వారా రూపొందించిన మార్ఫింగ్ కంటెంట్‌పై సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల దృష్టికి వచ్చిన మూడు గంటల్లోపు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచార ప్రతినిధులు తాము ఉపయోగించే ఏవైనా ఏఐ-జనరేటెడ్ లేదా ఏఐ ద్వారా మార్పులు చేసిన కంటెంట్‌పై 'ఏఐ-జనరేటెడ్' 'డిజిటల్లీ ఎన్‌హాన్స్‌డ్' లేదా 'సింథటిక్ కంటెంట్' అని స్పష్టంగా లేబుల్ వేయాలని సూచించింది.

**NSD**

**--------------------------**

**WB – VOTERS**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల గణాంకాలను విడుదల చేసింది. అధికారిక లెక్కల ప్రకారం, ఈ దశలో ఇప్పటి వరకు మొత్తం 3 కోట్ల 60 లక్షల 77 వేల 171 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అర్హత సాధించారు. ట్రిబ్యునళ్లు తుది జాబితాను సమర్పించిన తర్వాత ఈ గణాంకాల్లో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది.

**NSD**

**--------------------------**

**INDIA-US TALKS**

భారత్ అమెరికా దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఈరోజు ప్రత్యక్ష చర్చలు పునఃప్రారంభం కానున్నాయి. మారుతున్న ప్రపంచ సుంకాలకు అనుగుణంగా చర్చల ముసాయిదాను పునర్వ్యవస్థీకరించే లక్ష్యంతో ఒక ఉన్నత స్థాయి భారత ప్రతినిధి బృందం మూడు రోజుల చర్చల నిమిత్తం వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్తోంది. గత నాలుగు నెలలుగా వర్చువల్ పద్ధతిలో కొనసాగిన ఈ చర్చలు, ఇప్పుడు తొలిసారిగా ముఖాముఖిగా జరగనుండటం గమనార్హం. ముఖ్య ప్రతినిధి దర్పణ్ జైన్ నాయకత్వంలోని భారత బృందంలో వాణిజ్య, కస్టమ్స్  విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల అధికారులు ఉన్నారు.

**NSD**

**--------------------------**

**GOVT-WEST ASIA UPDATE**

బుకింగ్‌లకు అనుగుణంగా గృహ అవసరాల ఎల్పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగానే కొనసాగుతోందని, నిన్న ఒక్కరోజే 53.5 లక్షలకు పైగా సిలిండర్లను డెలివరీ చేసినట్లు ప్రభుత్వం ఈరోజు తెలిపింది. 'MYPNGD.in' వెబ్‌సైట్ ద్వారా ఇప్పటివరకు 39 వేల మందికి పైగా పీఎన్‌జీ వినియోగదారులు తమ ఎల్పీజీ కనెక్షన్లను స్వచ్ఛందంగా వదులుకున్నారని పెట్రోలియం ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల్లో హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న రెండు భారతీయ నౌకలపై కాల్పుల ఘటన చోటుచేసుకుందని, ఆ తర్వాత అవి తిరిగి పర్షియన్ గల్ఫ్ వైపు మళ్లాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. కాగా, భారత్‌లోని ఇరాన్ రాయబారిని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పిలిపించింది.

**NSD**

**--------------------------**

**UTTARAKHAND-AKSHAYA TRITIYA**

అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తరాఖండ్‌లోని గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలుపులు వేద మంత్రోచ్చారణలు, ఆధ్యాత్మిక కోలాహలం మధ్య భక్తుల కోసం ఈరోజు తెరుచుకున్నాయి. వేలాది మంది భక్తులు ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ రెండు పుణ్యక్షేత్రాల తలుపులు తెరుచుకోవడంతో రాష్ట్రంలో వార్షిక చార్ ధామ్ యాత్ర అధికారికంగా ప్రారంభమైంది.

**S/B – CM PUSHKAR SINGH**

**NSD**

**--------------------------**

**IRAN-US TALKS**

అమెరికా ప్రతినిధులు చర్చల నిమిత్తం ఈ రాత్రికి పాకిస్థాన్ చేరుకుంటారని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ తోసిపుచ్చింది. అమెరికాతో రెండో రౌండ్ శాంతి చర్చలకు తాము అంగీకరించలేదని ఇరాన్ స్పష్టం చేసింది. వాషింగ్టన్ అడ్డగోలు డిమాండ్లు, అవాస్తవిక అంచనాలు, తరచూ మారుస్తున్న వైఖరి  కొనసాగుతున్న నౌకా దళ దిగ్బంధనాన్ని కారణంగా చూపుతూ చర్చల ప్రతిపాదన తిరస్కరించినట్లు ఇరాన్ చెప్పింది.

**NSD**

**--------------------------**

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి న్యూ చండీగఢ్‌లో జరిగిన మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ పై పంజాబ్ కింగ్స్ 54 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. పంజాబ్ కింగ్స్ ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌లలో విజయం సాధించి, ఒక మ్యాచ్ ఫలితం తేలకపోవడంతో మొత్తం 11 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరో మ్యాచ్‌లో, నిన్న సాయంత్రం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన పోరులో ఆతిథ్య కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు రాజస్థాన్ రాయల్స్‌ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి, ఈ సీజన్‌లో తమ తొలి విజయాన్ని నమోదు చేసింది. ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**--------------------------**

**SHUKLA :: JAIRAJ** **MP-I**

**20.04.2026**

**WB - VOTERS**

The Election Commission has released figures of voters for the first phase of the assembly election in West Bengal. According to official figures, till date, 3 crore 60 lakh 77 thousand 171 electors are eligible to cast their votes in this phase. Of these, 1 crore 84 lakh 99 thousand 496 are male voters, 1 crore 75 lakh 77 thousand 210 are female voters, and 465 are third-gender electors. These figures will be revised once tribunals submit the final list of eligible voters.

Election authorities stress that security deployment, voter assistance, and polling logistics are being closely monitored to guarantee peaceful polling, officials are now working on the final details to plug any remaining gaps. In the meantime, campaign for the first phase has reached its peak, with the polling day being 23rd April.

**SANDIPON DASGUPTA/KOLKATA/MAIL/0605**

**JEETENDRA** **NP I**
**19.04.2026**

**INDIA-US TALKS**

India and the US will resume in-person negotiations on their proposed bilateral trade agreement (BTA) from tomorrow, with a senior Indian delegation travelling to Washington for a three-day round of talks aimed at recalibrating the framework amid shifting global tariff dynamics. The meeting will mark the first face-to-face engagement between the two sides in nearly four months, during which discussions continued virtually. The Indian team, led by chief negotiator Darpan Jain, will include officials from the commerce, customs and external affairs ministries.The talks assume significance as both countries reassess the contours of the proposed pact following changes in the US tariff regime. After the US Supreme Court struck down sweeping tariffs imposed under the International Emergency Economic Powers Act, Washington introduced a temporary 10 per cent tariff on imports from all countries for 150 days beginning February 24.

NET/0244HRS

**SWATI:MEENU** **EP-I** **19.04.2026**

**REV TN CAMPAIGNING**

In Tamil Nadu, as polling day approaches, star campaigners are

intensifying their efforts to reach out to voters across the state through rallies and roadshows.

Senior BJP leaders and Union Ministers Amit Shah and Rajnath Singh are on a whirlwind campaign tour in the state. Mr Shah addressed a massive rally at Mylapore in Chennai and held a roadshow at Erode. He criticized the Congress and DMK for voting against the Women's Reservation amendment bill in the Lok Sabha. Mr Shah also expressed confidence of National Democratic Alliance (NDA) forming government in the state under the leadership of AIADMK chief Edappadi K Palaniswami. He hit out at ruling DMK for dynastic politics, alleged corruption and law and order issues.

Addressing a poll rally in Tenkasi district, Senior BJP leader Rajnath Singh said the government is determined to implement the amendment bill regarding the Women's Reservation Act and no power in the world can stop them. He accused the ruling DMK government of playing with the lives of poor people, adding that corruption allegations have become a pattern in the state government. Mr Singh assured that if NDA is voted to power, the lamp lighting tradition at Thirupprankundram will be allowed. He also promised that the NDA government will form local units to tackle the menace of illicit liquor in the state.

Congress President Mallikarjun Kharge held public meeting in Hosur. He said, Opposition opposed the proposed delimitation exercise as it was aimed at dividing votes of Opposition parties and ruling. The Leader of Opposition in the Rajya Sabha also reiterated support for one-third reservation for women. The Congress Chief noted that the Chief Minister Stalin led DMK government, with Congress support ensured welfare schemes reached the poor and implemented guarantees effectively.

In the single-phase election to be held on the 23rd of this month, the fate of candidates in 234 constituencies will be decided by more than five crore voters in the state. <><><>

**PTI/JOY/ CHENNAI /MAIL/2036 HRS.**

**SWATI EP-I 19.04.2025**

**FUR REV EVE WB CAMPAIGNING**

Campaigning for assembly polls has intensified in West Bengal with senior leaders of various political parties conducting a series of rallies and

roadshows in the final days leading up to polling.

Senior BJP leader and Prime Minister Narendra Modi addressed rallies at multiple places **including Paschim Medinipur, Jhargram, Purulia and Bishnupur districts** in the state today. **Speaking at the rallies,** Mr Modi asserted that a double-engine BJP government in West Bengal will deliver double benefits to the women of the state. He stated that safety, dignity and prosperity of women are his party's top priorities. He accused the Trinamool Congress (TMC) of thwarting the entry of more women in legislative bodies, in collusion with the Congress.

He said, the upcoming assembly election in West Bengal is a battle to save the state's identity. The Prime Minister accused the Mamata Banerjee government of pursuing politics that favoured infiltrators over the native population. He alleged, there is growing anger in the state over ruling TMC's neglect, poor infrastructure and lack of opportunities for the youth. The Prime Minister accused TMC of ignoring people's problems and presiding over a system of corruption and extortion. He said, people are looking towards the BJP with hope for development and a better future. Mr Modi also alleged that TMC leaders are illegally occupying tribal land in several parts of the state.

**The Prime Minister also alleged that TMC has not given any priority to the health and education sectors of West Bengal. He said, a double engine BJP Government will ensure these vital sectors are transformed.**

BJP leader and Union Minister JP Nadda conducted a road show in Jalpaiguri district. Party leader and Tripura Chief Minister Manik Saha held road shows at Jiyaganj and Kandi in Murshidabad district.

TMC President and West Bengal Chief Minister Mamata Banerjee held public meetings at Hooghly district's Tarakeswar and Kalna in Purba Bardhaman district. She later held a road show in Bardhaman. Ms Banerjee **alleged** that if BJP comes to power in the state, it will take away all the welfare benefits introduced by the TMC government. She said, one crore girls in the state are receiving benefits under the Kanyashree programme. She accused the BJP-led government in the Centre of linking the delimitation bill with the women's quota legislation tabled in the Lok Sabha. The TMC Chief alleged that if the women's reservation bill was passed in September 2023, why the central government did not implement it.

The Congress, Left, and other parties are also actively campaigning across West Bengal. Leaders are employing a range of strategies, including

small public meetings, door-to-door outreach, and direct interactions with local residents, to connect with and win the support of voters.

Polling in West Bengal will be held in two phases, on 23rd and on 29th of of this month. <><><>

**KALYAN LAHA/KOLKATA/MAIL/PTI/NET/ 2034**

**SHUKLA MP-II**
**20.04.2026**
**IRAN-US TALKS**

Iran has denied agreeing to a second round of peace talks with the United States, directly contradicting President Donald Trump, who said American negotiators would arrive in Pakistan tonight for negotiations. Iran's official news agency IRNA cited Washington's excessive demands, unrealistic expectations, constant shifts in stance, repeated contradictions and the ongoing naval blockade as reasons for the refusal, describing the blockade as a breach of ceasefire conditions. Iran's Revolutionary Guard has also closed the Strait of Hormuz, requiring commercial ships to obtain explicit permission and follow Guard-approved routes, warning that vessels approaching without clearance could be targeted. More from our correspondent:

**(V/C-VINOD KUMAR)**

***US President Trump, accused Iran of a serious violation of the ceasefire, but struck a cautiously optimistic tone about the possibility of an eventual deal. He warned, however, that an agreement would come one way or another - reiterating that the US stands ready to respond forcefully if Tehran does not comply. American forces meanwhile continue enforcing the naval blockade.***

***Iranian authorities have linked the Lebanon situation directly to their broader talks with the US, and Tehran noted that their missile and drone launchers are being replenished at a faster rate than before the conflict began - a pointed signal to Washington ahead of any future negotiations.***

***In Lebanon, Israeli forces have established a Yellow Line in the south of the country, mirroring a similar boundary drawn in Gaza, to mark areas under Israeli control during the fragile ceasefire with Hezbollah. Israeli troops remain deployed in***

***several border towns, with accounts of homes being demolished in some areas, even as direct talks on disarming Hezbollah continue between Israel and Lebanese authorities.***

***In Yemen, the Houthi defence minister, Major General Mohammed al-Atifi, said his forces remain on high alert to confront what he described as any aggression against the Yemeni people, as the group watches developments across West Asia closely. Vinod Kumar for Akashvani News from Dubai.***

**CB/VINOD KUMAR/DUBAI/MAIL/0453**

**SHUKLA MP-II 20.04.2026**

**IPL**

In IPL Cricket, exceptional knocks from Priyansh Arya and Cooper Connolly and a squeeze put by bowlers in the second half helped Punjab Kings (PBKS) secure a 54-run win over Lucknow Super Giants (LSG) in New Chandigarh last night. Punjab Kings are at the top of the table, unbeaten, with five wins and a no result, giving them 11 points. LSG is at the eighth spot in the points table with two wins and four losses. Chasing a target of 255 runs, Lucknow Super Giants could manage just 200 for 5 in the stipulated 20 overs. For Punjab Kings, Marco Jansen scalped two wickets while Arshdeep Singh, Vijaykumar Vyshak and Yuzvendra Chahal took a wicket each.

Earlier, Lucknow Super Giants won the toss and opt to Bowl. Batting first, Punjab Kings produced a record-breaking batting display to post 254 for the loss of seven wickets, with blistering knocks from Priyansh Arya (93 in 37 balls) and Cooper Connolly (87 in 46 balls). For Lucknow Super Giants, Prince Yadav and Manimaran Siddharth scalped two wickets each, while Mohammed Shami and Mohsin Khan claimed a wicket each. In other match, hosts Kolkata Knight Riders defeated Rajasthan Royals by four wickets in the league match at Eden Gardens this evening to register their first win of the tournament this season.

Today, Gujarat Titans will face Mumbai Indians at the Narendra Modi Stadium in Ahmedabad. The match will start at 7:30 PM.

**CB/CRICBUZZ/ANI/0500**

**UTTARAKHAND-AKSHAYA TRITIYA:** The portals of Gangotri and Yamunotri

Dhams in Uttarakhand were opened for devotees today amid Vedic chants and religious fervour on the occasion of Akshaya Tritiya. Thousands of devotees witnessed the ceremonial opening. The doors of Gangotri Dham were opened at 12:15 PM, while Yamunotri Dham opened at 12:35 PM. Uttarakhand Chief Minister Pushkar Singh Dhami offered prayers on the occasion. With the opening of both shrines, the annual Char Dham Yatra in the state has formally begun. The Chief Minister said, the government has made extensive arrangements to ensure a safe and smooth pilgrimage, with special focus on convenience, security and healthcare facilities for devotees.

**(S/B: CM-PUSHKAR SINGH DHAMI)**

**GOVT-WEST ASIA UPDATE:** The government today said that domestic LPG cylinder deliveries remain normal against bookings, with more than 53.5 lakh cylinders delivered yesterday. The Ministry of Petroleum and Natural Gas said over 39 thousand PNG consumers have surrendered their LPG connections through the MYPNGD.in website. The Ministry added that the average auto LPG sales by public sector oil marketing companies in April has reached 305 metric tonnes per day. It said the supply of petroleum products and LPG is being ensured across the country, with no shortages reported at LPG distributorships. It further stated that enforcement actions are continuing nationwide to curb hoarding and black marketing, with more than 2,400 raids conducted yesterday. Online LPG bookings have also increased to about 98 per cent across the industry. The government said port operations across the country are normal with no congestion reported. The Ministry of Ports, Shipping and Waterways informed that the Indian-flagged crude oil tanker Desh Garima, carrying 31 Indian seafarers, safely crossed the Strait of Hormuz and is expected to arrive in Mumbai on Wednesday. The External Affairs Ministry said that in the past 24 hours, two Indian vessels reported a firing incident while transiting the Strait of Hormuz and subsequently returned to the Persian Gulf. No injuries were reported. The Ministry said Iran's Ambassador to India was summoned by the Ministry of External Affairs, where the Foreign Secretary expressed deep concern over the incident and stressed the importance of ensuring the safety of merchant shipping and

seafarers. He urged that India’s concerns be conveyed to Iranian authorities and that facilitation of India-bound ships through the Strait be resumed at the earliest.

**EC-SOCIAL MEDIA CONTENT:** The Election Commission has reiterated that all stakeholders should ensure responsible and ethical use of social media and digital platforms during the ongoing elections. In a statement, the poll body directed that any misleading or unlawful AI-generated or manipulated content shall be acted upon within three hours of being brought to notice of the social media platforms. It said that political parties, candidates and campaign representatives must ensure that any synthetically generated or AI-altered content used for campaigning are clearly labelled as AI-Generated, Digitally Enhanced or Synthetic Content. It must also disclose the originating entity. The Commission added that over eleven thousand such social media posts or URLs have been identified and acted upon since the announcement of elections.